అలెక్సేయ్ లాప్తేవ్

చిన్నారి చిరుతలు

చిత్రాలు రచయితవి





‘‘లేడిపిల్లా! తినుము దీనిని దిగులుపడక,
కమ్మగ రుచించును ఈ పిక్క.’’



ఇద్దరు గట్టిగ పట్టిరి టర్నిప్‌ను
ఎవరికి దక్కునో చిట్టచివరకది?




''ఓయ్, చిట్టి దేవదారూ!
ఈ కాయ నీదే కదూ?''



మిత్రుల నడుమ అపుడపుడు సంభవించు,
కాలి తాపులు, శిరముతో కుమ్ములు.



గుర్రపు పిల్లలు రెండు,
గారడి మొగ్గలు మెండు.



ఇది మనపాలిటి వరాల మూట!

మరి, దీనిని ఇంటికి మోయుట ఎట్టుల?



చిరుత జీబ్రా వింతగ పారజూచింది:
''అరె! ఏడ పోయెను తూరీగ?'' అని విస్తుపోయింది.



కుంచెలు, పెన్సళ్లూ పొత్తుగ పనిచేస్తే,
ఎంతటి మోదము, ఎంతటి ఆనందము!




అన్నా చెల్లీ చెలిమిని పోయెదరూ
అనుదినమూ బాలవిహారుకు భలె హాయిగనూ.



బడాయి పల్కెను బాతుపిల్లడు మరగాళ్లెక్కి:
''చూడవె అమ్మా! నాన్నను మించిన పొడగరినే నేను!''



‘‘రోజంతయు కష్టపడీ పట్టితెచ్చితి ఈ కానుకను,
నీ జన్మదినానికి అందుకొనుము నా శుభాకాంక్షలు!’’



''అయ్యో, అయ్యో! ఏమి చేతుమిపుడు?
పోయెను మన తిండి, పస్తు మనకిపుడు!''



కుందేటిని జూచి విస్తుపోయె నత్తలు:
‘‘ఇవేటి చిందులు, ఇవేటి గంతులు!’’




దాగుడుమూతలలో కిటుకు చెప్పెద నీకు,
దాగురించుట మేలు నీ తోకయు పంజాలూ.



ఏతాం బల్లపై గున్నఏనుగు కూర్చుంటే,
ఏతాం ఆడదు ఎందరు ఎక్కినా.



తొట్టె వుంది, నీళ్లున్నాయి, ఇక
తొండంతో 'షవర్' కేమి లోపం!



ఎరువు ఈకల బడాయికోరును
ఆమడనుండే పోల్చుకుందరు అందరూ.



బొరియ చెంతనున్న ఎండు కర్బూజా డిప్పతో
ఎంతో చక్కని ఏతాం చెయ్యొచ్చు.

А. Лаптев
МАЛЫШИ

на языке телугу

A. Laptev
ANIMAL BABIES

in Telugu



అనువాదం: పువ్వల లక్ష్మణరావు

"రాదుగ" ప్రచురణాలయం
మాస్కో

సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది